## శాఫ్ విజేత భారత్

శాఫ్ అండర్-19 చాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత జట్టు గెలుచుకుంది. అరుణాచ్‌ప్రదేశ్‌లోని యుపియాలో మే 18న నిర్వహించిన ఫైనల్లో భారత జట్టు బంగ్లాదేశ్ జట్టును ఓడించింది. నిర్దేశిత సమయానికి ఇరు జట్ల స్కోర్లు సమం కావడంతో పెనాల్టీ షూటౌట్ ద్వారా భారత్ విజేతగా నిలిచింది.

**భాంబ్రీ:** ఫ్రాన్స్‌లో మే 18న నిర్వహించిన ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ పురుషుల డబుల్స్ ఫైనల్లో భారత ప్లేయర్ యూకీ భాంబ్రీ జోడీ రన్నరప్‌గా నిలిచింది. భాంబ్రీ-రాబర్ట్ గాలోవే (అమెరికా) జోడీ ఫ్రాన్సిస్కో కాబ్రల్ (పోర్చుగల్)-లుకాస్ మీడ్లర్ (ఆస్ట్రేలియా) జోడీ చేతిలో ఓటమిపాలైంది.

# ప్రపంచ ఉత్తరాగ్రాన ఉన్న అతిపెద్ద పట్టణం ఏది?

**1. దేశంలోని కింది తెగలను వాటి రాష్ట్రాలతో జతపర్చండి?**

1. ఆది — ఎ. కర్ణాటక
2. ఆదియన్ — బి. హిమాచల్‌ప్రదేశ్
3. అగారిస్ — సి. అరుణాచల్‌ప్రదేశ్
4. అంద్ — డి. జార్ఖండ్
ఇ. మహారాష్ట్ర

1) 1-డి, 2-బి, 3-ఇ, 4-సి
2) 1-బి, 2-సి, 3-ఎ, 4-ఇ
3) 1-సి, 2-ఎ, 3-డి, 4-ఇ
4) 1-ఇ, 2-డి, 3-బి, 4-ఎ

**2. కింది వాటిలోని ఏ డ్యామ్ దాని నదితో సరిగా జతపరచలేదు?**

1) ఇందిరాసాగర్- నర్మద 2) శ్రీశైలం- కృష్ణా
3) ఇడుక్కి- పెరియార్ 4) తెహ్రీ- అలకనంద

**3. దేశ విద్యుత్ ఉత్పత్తిలో వివిధ రంగాల వాటాలకు సంబంధించి సరైనవి గుర్తించండి?**

ఎ. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి వాటా అత్యధికంగా ఉంది
బి. జల విద్యుత్ ఉత్పత్తి రెండో స్థానంలో ఉంది
సి. పునరుత్పాదక విద్యుత్ వనరుల వాటా మూడో స్థానంలో ఉంది
డి. అణు విద్యుత్ ఉత్పత్తి అతి తక్కువగా ఉంది

1) ఎ, డి 2) సి, డి 3) ఎ, బి, సి, డి 4) బి, డి

**4. సౌదీ అరేబియా దేశాన్ని అధిగమించి భారత్‌కు చమురు సరఫరా చేస్తున్న దేశాల్లో రెండో స్థానంలో ఉన్న దేశం?**

1) ఖతార్ 2) ఇరాక్ 3) ఇరాన్ 4) రష్యా

**5. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి?**

1) జూలై 4 ఉష్ణోగ్రత కంటే జనవరి 3 ఉష్ణోగ్రత కొంచెం ఎక్కువగా ఉంటుంది
2) భూ ఉపరితలం నుంచి ప్రతిబింబించే సౌరవికిరణాన్ని అల్బిడో అంటారు
3) అన్ని వాతావరణ, శీతోష్ణస్థితి మార్పులు స్ట్రాటో ఆవరణంలో జరుగుతాయి
4) 23 $1/2^0$ ఉత్తర అక్షాంశం వద్ద జూన్ 21న సూర్యుడు నడినెత్తిన ఉంటాడు

**6. కింది వాటిని జతపర్చండి?**

1. గురుడు — ఎ. టైటాన్
2. గనిమెడ్ — బి. అంగారకుడు
3. ఫాబోస్ — సి. ఇంద్రుడు
4. ట్రిటాన్ — డి. శని

1) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**7. దేశంలో అత్యంత పొడవైన జల రవాణా మార్గం ఏది?**

1) సాదియా-ధూబ్రి 2) కొట్టాపురం-కొల్లాం
3) కాకినాడ-పుదుచ్చేరి 4) అలహాబాద్-హల్దియా

**8. కింది వాటిలో ఏది అగ్ని శిలలకు సంబంధించింది కాదు?**

1) గ్రానైట్ 2) బసాల్ట్ 3) క్వార్ట్జ 4) పెగమాటైల్

**9. కింది వాటిని పరిశీలించండి?**

**ప్రతిపాదన (ఏ):** శుక్ర గ్రహం మీద జీవి నివసించి ఉండటం అసాధ్యం
**కారణం (ఆర్):** శుక్రుని వాతావరణం అంతా దాదాపు కార్బన్ డై ఆక్సైడ్ వాయువుతో నిండి ఉంది

1) ఏ, ఆర్ నిజమైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ
2) ఏ, ఆర్ నిజమైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఏ నిజమైనది, ఆర్ నిజమైనది కాదు
4) ఏ నిజమైనది కాదు, ఆర్ నిజమైనది

**10. జతపర్చండి?**

1. ప్రపంచంలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ప్రాంతం — ఎ. వోస్టోక్ (అంటార్కిటికా ఖండం)
2. ప్రపంచంలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ప్రాంతం — బి. అజీజియా (సహారా ఎడారి)
3. ప్రపంచంలో నమోదైన రెండో అత్యధిక ఉష్ణోగ్రత ప్రాంతం — సి. ఓమికాన్ (సైబీరియా)
4. ప్రపంచంలో నమోదైన రెండో అత్యల్ప ఉష్ణోగ్రత — డి. మృతలోయ (సోనారన్ ఎడారి)

1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి 4) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

**11. వాతావరణంలో లేని వాయువును గుర్తించండి?**



1) క్లోరిన్ 2) నైట్రోజన్ 3) ఆర్గాన్ 4) మీథేన్

**12. ఉష్ణమండల తుఫానులు, అవి పిలిచే పేరుకు సంబంధించిన జతల్లో సరైనవి?**

ఎ. అట్లాంటిక్, ఈశాన్య పసిఫిక్- హరికేన్
బి. వాయవ్య పసిఫిక్- టైఫూన్
సి. దక్షిణ పసిఫిక్, హిందూ మహాసముద్రం- సైక్లోన్ (తుఫాన్)

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**13. కింది ఏ రకపు మేఘాలు ఉన్నప్పుడు సరైన వాతావరణం ఉండదు?**

1) క్యుములోనింబస్ 2) స్ట్రాటస్
3) క్యుములస్ 4) సిర్రస్

**14. జతపర్చండి?**

1. పవన భూ స్వరూపాలు — ఎ. యార్డాంగ్స్, ప్లయాలు, బోడి గుట్టలు (ఇన్సెల్‌బర్గ్)
2. నదుల భూ స్వరూపాలు — బి. కాస్కేడ్‌లు కెమ్స్, హగ్‌బాక్‌లు, స్పర్స్‌లు
3. హిమానీ నదాలు — సి. ఎరిటే, ఫియోర్డ్స్, హర్న్

1) 1-బి, 2-ఎ, 3-సి 2) 1-ఎ, 2-సి, 3-బి 3) 1-ఎ, 2-బి, 3-సి 4) 1-సి, 2-బి, 3-ఎ

**15. నాగరికత ఊయలలుగా ప్రసిద్ధి చెందినవి?**

1) లోయలు 2) మైదాన ప్రాంతాలు 3) పీఠభూములు 4) పర్వతాలు

**16. జతపర్చండి?**

1. భూ ఉపరితలంలో ఉన్న మొత్తం జలభాగం — ఎ. 61 శాతం
2. ఉత్తరార్ధగోళంలో జలభాగం — బి. 97 శాతం
3. దక్షిణార్ధగోళంలో జలభాగం — సి. 81 శాతం

1) 1-బి, 2-సి, 3-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి
3) 1-సి, 2-బి, 3-ఎ
4) 1-బి, 2-ఎ, 3-సి

**17. జతపర్చండి?**

1. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం ఉష్ణప్రవాహం — ఎ. ఎంటిల్లిస్ ప్రవాహం
2. దక్షిణ అట్లాంటిక్ మహాసముద్ర ఉష్ణప్రవాహం — బి. సుసీమా ప్రవాహం
3. ఉత్తర పసిఫిక్ మహాసముద్ర ఉష్ణప్రవాహం — సి. బ్రెజిలియన్ ప్రవాహం
4. దక్షిణ పసిఫిక్ మహాసముద్ర ఉష్ణప్రవాహం — డి. క్రామ్‌వెల్ ప్రవాహం

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
3) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
4) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి

**18. సంవత్సరంలో ఏ ప్రదేశంలోనైనా ఏ గ్రహణాలు ఎక్కువ ఏర్పడతాయి?**

1) చంద్ర గ్రహణాలు
2) సూర్య, చంద్ర గ్రహణాలు సమానంగా ఉంటాయి
3) సూర్య గ్రహణం 4) ఇంద్ర గ్రహణాలు

**19. డైమండ్ రింగ్ దృగ్విషయం సూర్యగ్రహణం విడిపోయే సమయంలో ఏ ప్రదేశంలో ఏర్పడుతుంది?**

1) సూర్యుని క్రోమోస్పియర్ దిగువ భాగం
2) సూర్యుని క్రోమోస్పియర్ ఎగువ భాగం
3) సూర్యుని కరోనా దిగువ భాగం
4) సూర్యుని కరోనా ఎగువ భాగం

**20. భూమిపై పోటుపాటులను కలగజేయడంలో సూర్యుడు, చంద్రుని బలాల నిష్పత్తి భూమిపై ఏ విధంగా ఉంటుంది?**

1) 5:5 2) 5:11 3) 10:2 4) 15:20

**21. వేలా పరిమితి (టైడల్ రేంజ్) అంటే?**

1) ఒక పోటుకు, తర్వాత పోటుకు మధ్యగల కాలపరిమితి
2) రెండు పోటుల మధ్య కాలపరిమితి
3) రెండు పాటుల మధ్య కాల పరిమితి
4) పోటుపాటుల వల్ల కలిగే నీటి మట్టపు భేదం

**22. శిలావరణం దేన్ని సూచిస్తుంది?**

1) భూ పటల సముద్ర భూ తలాలు
2) భూ పటల ఖండ భూ భాగాలు
3) భూ ప్రావారంపై ఉన్న ఘనస్థితిలో ఉన్న భాగం
4) భూ ప్రావారంపై ద్రవస్థితిలో ఉన్న భాగం

1) ఎ, సి, డి 2) సి, డి 3) ఎ, బి, సి 4) బి, డి

**23. భూ పటలాన్ని, ప్రావారాన్ని వేరు చేసేది ఏది?**

1) రిపెటెడిస్ కంటిన్యుటీ
2) మొహరోవిసిక్ డిస్‌కంటిన్యుటీ
3) గూటెన్‌బర్గ్ డిస్‌కంటిన్యుటీ
4) లేహ్‌మాన్ డిస్‌కంటిన్యుటీ

**24. అవక్షేప శిలలకు సంబంధించి సరైనవి?**

ఎ. ఇవి పొరల రూపంలో ఉంటాయి
బి. ఇవి సచ్ఛిద్ర శిలలు సి. ఇవి మెత్తని శిలలు

1) ఎ, బి, సి 2) బి, సి 3) ఎ, బి 4) ఎ, సి

**25. కింది వాటిని పరిశీలించండి?**

**ప్రతిపాదన (ఏ):** అపసరణ పలక సరిహద్దుల వల్ల సముద్ర భూతల విస్తరణ జరుగుతుంది
**కారణం (ఆర్):** అభిసరణ పలక సరిహద్దుల ఫలితంగా భ్రంశ రేఖలు ఏర్పడతాయి

1) ఏ, ఆర్ నిజమైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ
2) ఏ, ఆర్ నిజమైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఏ నిజమైనది, ఆర్ నిజమైనది కాదు
4) ఏ నిజమైనది కాదు, ఆర్ నిజమైనది

**26. సున్నపురాయి ప్రాంతంలో ఏర్పడిన మైదానాన్ని ఏమంటారు?**

1) సున్నపురాయి మైదానం
2) ఒండలి మైదానం
3) కారెస్ట్ మైదానం 4) పెనిప్లేన్

**27. ఎడారి ప్రాంతాల్లోని హరివాణంలో ఏర్పడే ఉప్పునీటి సరస్సులను ఏమని పిలుస్తారు?**

1) లోయస్ 2) బార్కాన్స్
3) ప్లయాలు 4) ఆర్టీజియన్ బుగ్గలు

**28. స్ట్రాటో ఆవరణానికి సంబంధించి తప్పుగా పేర్కొన్న వాక్యాన్ని గుర్తించండి?**

1) ఇది దాదాపు 80 కి.మీ వరకు విస్తరించి ఉంటుంది
2) ఈ ప్రాంతం మేఘరహితంగా, పారదర్శకంగా, పలుచబడి ఉంటుంది
3) దుమ్ము, ధూళి రేణువులు ఉండవు
4) ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది

**29. ఏ ఆవరణంలో ఉష్ణోగ్రత ఎత్తుతో పాటు పెరుగుతుంది?**

1) ట్రోపో 2) థర్మో 3) మెసో 4) స్ట్రాటో

**30. ధ్రువ ప్రాంతాల్లో సాధారణంగా ఉష్ణోగ్రత తక్కువగా ఉండటానికి కారణం ఏమిటి?**

1) పగటి సమయం తక్కువగా ఉండటం
2) సౌర కిరణాలు ఏటవాలుగా పడటం
3) అధిక పీడనం
4) హిమావృతానికి చెందిన ఆల్బిడో

1) ఎ, బి 2) ఎ, సి, డి 3) బి, డి 4) పైవన్నీ

**31. కింది వాటిని పరిశీలించండి?**

**ప్రతిపాదన (ఏ):** భూమి తన కక్ష్యా మార్గంలో అపహేళి స్థానంలో ఉన్నప్పుడు అధిక పరిమాణంలో సౌరశక్తి చేరుతుంది
**కారణం (ఆర్):** భూమి సూర్యునికి అతిదగ్గరగా ఉంటుంది

1) ఏ, ఆర్ నిజమైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ
2) ఏ, ఆర్ నిజమైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఏ నిజమైనది, ఆర్ నిజమైనది కాదు
4) ఏ నిజమైనది కాదు, ఆర్ నిజమైనది

**32. భూ వాతావరణం ఏ సమయంలో వేడెక్కుతుంది?**

1) ఉదయం 6 గంటల నుంచి
2) మిట్టమధ్యాహ్నం నుంచి
3) 2 గంటల తర్వాత నుంచి
4) సాయంత్రం 6 గంటల తర్వాత

**33. భూమధ్య రేఖ అల్పపీడన మేఖల ఏర్పడటానికి కారణం?**

1) గాలులు ఉద్ధితం చెందడం వల్ల
2) భూమధ్య రేఖ ప్రాంతంలో భూ వ్యాసం ఎక్కువగా ఉన్నందున
3) సముద్ర ఉపరితలల ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నందున 4) 1, 2

**34. రుతుపవనాలు ఏర్పడటానికి ప్రధాన కారణం?**

1) భూమి, నీరు విభిన్న రీతుల్లో ఉష్ణాన్ని గ్రహించడం, చల్లబడటం
2) ఎగువ ట్రోపోఆవరణంలో వీచే జెట్ ప్రవాహాలు
3) 1, 2 4) ఏదీకాదు

**35. రాత్రివేళలో పర్వత శిఖరాల నుంచి లోయల్లోకి ప్రసరించే చల్లటి గాలి వల్ల ఏర్పడే పవనాలు ఏవి?**

1) లోయ పవనాలు 2) కెటబాటిక్ పవనాలు
3) భూమీ్మద గాలులు 4) ఫాక్ పవనాలు

**36. పవనాలను సరిగా జత చేయండి?**

1. శాంటా అనా — ఎ. అర్జెంటీనా
2. చినూక్ — బి. ఆల్ప్స్
3. ఫాన్ — సి. రాకీస్
4. జోండా — డి. కాలిఫోర్నియా

1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**37. పశ్చిమ పవనాలకు సంబంధించిన వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. మధ్యధరా సముద్ర ఉత్తర తీర ప్రాంతానికి వర్షపాతాన్ని ఇచ్చే ముఖ్యమైన పవనాలు
బి. ఖండాల పశ్చిమ ప్రాంతాల్లోనే వర్షాన్ని ఇచ్చి తూర్పు ప్రాంతాల్లో ఇవ్వలేవు
సి. దక్షిణార్ధ గోళంలో అత్యంత స్థిరంగా, వేగంగా వీస్తుంటాయి

1) ఎ, సి 2) బి, డి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**38. ప్రపంచ ఉత్తరాగ్రాన ఉన్న అతిపెద్ద పట్టణం ఏది?**

1) మర్మాన్స్క్ 2) స్టాక్‌హోం
3) బర్‌కుట్స్ 4) ఫెయిర్ బ్యాంక్

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-3, | 2-4, | 3-3, | 4-4, | 5-1, | 6-2, |
| 7-4, | 8-3, | 9-1, | 10-1, | 11-1, | 12-4, |
| 13-1, | 14-3, | 15-2, | 16-4, | 17-3, | 18-3, |
| 19-4, | 20-2, | 21-4, | 22-3, | 23-2, | 24-1, |
| 25-2, | 26-3, | 27-3, | 28-1, | 29-2, | 30-3, |
| 31-4, | 32-3, | 33-4, | 34-3, | 35-2, | 36-1, |
| 37-4, | 38-1 | | | | |

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్
9966330068

